**Namasthe Telangana**

# గురుకులాల్లో 313 టీచర్ పోస్టులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని గురుకులాల్లో 313 టీచర్ పోస్టులు భర్తీ చేయాలని సొసైటీ పాలకమండలి నిర్ణయించింది. ఈ పోస్టుల భర్తీ బాధ్యతను రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు అప్పగించింది. శుక్రవారం డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి నేతృత్వంలో పాలక మండలి సమావేశం జరిగింది. అన్ని గురుకులాల్లో ఒకే సర్వీస్ రూల్స్ అమలు చేయాలని సమావేశం నిర్ణయించింది. విద్యార్థులకు యూనిఫారాలు, నోట్‌పుస్తకాలు, స్టేషనరీ, బెడ్డింగ్ మెటీరియల్, ట్రంక్ బాక్స్‌లు, ప్లేట్లు, గ్లాసులు, షూ పంపిణీకి ఆమోదం తెలిపింది. సమావేశంలో విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి రంజీవ్ ఆర్ ఆచార్య, ఆ శాఖ డైరెక్టర్ జీ కిషన్, తెలంగాణ గురుకులాల సొసైటీ కార్యదర్శి శేషుకుమారి ఇతర పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

- టీఎస్‌పీఎస్సీ ద్వారా భర్తీ
- తెలంగాణ గురుకులాల సొసైటీ పాలక మండలి నిర్ణయం
- గురుకుల సొసైటీల్లో కామన్ సర్వీస్ రూల్స్ అమలు